# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from the Telugu Fine Arts Society*



KILMER FACILITY, NJ 080
PM
MAR 10
1984


TFAS
C/O Dr. R.K. JONNADA
77 HILLCREST DRIVE
MORRISTOWN, N.J. 07960


FIRST CLASS




TO:

MARCH 1984

పాఠక మిత్రులకు రక్తాక్షి యుగాది శుభాకాంక్షలతో, ఆయురారోగ్యైశ్వర్యములను కోరుతూ....

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from the Telugu Fine Arts Society*

సంపుటి 1: మార్చి 1984 : సంచిక 3.


## మా మాట:

పాఠక మిత్రులకు ఉగాది శుభాకాంక్షలు. మన సంస్థను State of NJ లో ఫిబ్రవరి 6, 1984 న Incorporate చేయుటమైనది.

ఉగాది రోజున మన తెలుగు దేశములో క్రొత్తగా చిగురించిన వేపపువ్వుతో అనేక నూతన పదార్థములతో కలిపి పచ్చడిగా చేసి సేవిస్తారు. అలాగే ఏప్రిల్ 7న మన సంస్థలోని పిన్నలు, పెద్దలు కలిసి ఉగాది పచ్చడిలాగునే వైవిధ్యము కలిగిన చక్కటి కార్యక్రమమును సమకూరుస్తున్నారు. ఆ రోజున మీరందరూ, మీ మీ మిత్రులతో విచ్చేసి జయప్రదము గావించ గలరని ఆశిస్తున్నాము.

ఈ కార్యక్రమములోనే మన సంస్థ యొక్క కార్యవర్గమునకై ఎన్నికలకు ప్రయత్నములు జరుగుచున్నవి.

ఈ వేసవిలో పిల్లల ఆధ్వర్యమున Youth Festival జరుపుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. పెద్దల ప్రోత్సాహము ముందుగా ఈ విషయములో ఎంతో అవసరము. మీ పిల్లలను ప్రోత్సహించండి. మార్చి 17న జరుగు అమూర్తి దినోత్సవమునకు సంగీత ప్రియులు, ఈ తరుణము ఎక్కువ సంఖ్యలో రాగలరని కోరుచున్నాము.

ఇట్లు
రామకృష్ణ జొన్నాడ.

## Telugu Association of Youths (TAY)

TFAS is proud to introduce to you their newly formed youth committee, TELUGU ASSOCIATION OF YOUTHS (TAY). TAY's goal is to allow youths to express and to exchange their views, ideas and problems. To make this successful, we need all the support, help and cooperation we can get from you and your family. Come and participate on April 7th, Ugadiday. We will discuss what we all want.

We also want to start a Youth Corner in Telugu Jyothi. Please send articles, jokes, puzzles etc. to:

TFAS, c/o Dr. R.K. Jonnada, 77 Hillcrest Ave., Morristown, N.J. 07960

For further information please contact:
Madhu Jonnada, (201) 267-1764;
Usha Raghunathan,(201) 463-0876;
Lakshmi Rao, (212) 886-4647;
Sudhir Kondisetty, (201) 328-0759;
Uma Chalikonda, (201) 873-2420.

## అట్టమీంది బొమ్మ : చిత్రం : శ్రీకృష్ణ వేమూరి PISCATAWAY, NJ.

"ఇరులూరి గిన వల్లరి దాం
తరులను బోలి సంజీవతె తళ్కులు బారలన్
చిలువగవ్వ గుత్తములుగా
నరుదెంచెను రేవి యుగాది యందము పొందై."


EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY

BEST BUY IN TOWN

J.P. GENERAL GROCERS

86-15 ROOSEVELT AVE.
JACKSON HEIGHTS, N.Y. 11372
(212) 639-6300

*We carry a full range of Indian/Pakistani Groceries and spices. Patak's Pickles. Long Grain Rice. Toordal and many more items.*
*Mail Order accepted.*
*Rent Video Cassettes Dollar a day.*
*Fresh vegetables, records and audio cassettes are available.*

Ample Parking Available.
Open 7 Days 10.00 a.m. to 7.30 p.m.

01845 1284

018451284

EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY

## రక్తాక్షి

- శ్రీ వేమూరి వేంకట రామనాథం
న్యూయార్క్

ఇరులొరిగిన వల్లరి దాం
తరులను తొలి సంజ వెల్గు తళుకులు పారలన్
చిఱునగవు గుత్తములుగా
నరుదెంచెను రవి యుగాది యందము పొందై.

కన్నుల నెత్తురు కాల్వల
టున్నది నీ ముద్దుపేరు వ్యంగ్యమ్మో, బ్ర
హ్మన్న యెదో ముచ్చటకై
యన్నామము నిచ్చియుండెనొ రక్తాక్షీ.

నెత్తురు పరువము కొఱతై
మృత్తిక బొమ్మల గతిన్ చరించెడు జనులన్
క్రొత్త తలంపుల తీపుల
పొత్తున చివురింప జేయవో రక్తాక్షీ.

మును నీ విట విహరించిన
దినముల స్మృతి చిత్రమేద, దినదిన గండ
మ్మను రీతి వెతల కతలా
మనుగడ లే నాట వెత, మఱి, రక్తాక్షీ.

నీ విశ్వయాన విధిలో
నే నైన యమర్త్యరాగ శృంగారమ్ముల్
నీ వీక్షణ రేఖలలో
మూంవెట్టి ధరిత్రి చిమ్ము మా రక్తాక్షీ.

---

శ్రీ వేమూరి వేంకట రామనాథంగారు రచించిన "సన్నుతి" శ్రీ వేంకటేశ్వరుడిపై శతకము (తిరుమల-తిరుపతి దేవస్థానం వారి ప్రచురణ) ఎంతో హృద్యమంగా ఉంది. ఏడుకొండల శోభను, కొండ మెట్లను, పుష్కరిణిలో స్నానం, వరాహస్వామి దర్శనం, శ్రీవారి వైభవం, భక్తుల హావభావాలు, తిరుమలేశుని దివ్య మంగళ విగ్రహం, అర్చన, హారతి, ప్రభాత వేళల ప్రకృతి సౌందర్యాలు ఎంతో చక్కగా వర్ణించారు. "తేనె సోనలు పులకించు పూవుల తనంతనే చేరదే తేటి, తేనె బాయలకును వోవనట్లు విరి కందునే తన్మయ భృంగ సుభగయుల్" అని భగవంతుడు, భక్తునకు గల సంబంధ బాంధవ్యములను రమణీయముగా, చమత్కృతిలో చిత్రించారు. అందరూ తప్పక చదువదగిన శతకమిది. శ్రీ రామనాథంగారి రచనలు: సంయుక్త (గేయ నాటిక), చంద్రరేఖ (పద్య సంపుటం), సౌందర్య సమీక్ష (సారస్వత వ్యాసములు), బిచ్చగత్తె (సాంఘిక నాటకము), చంచల (చారిత్రక నాటకము), ఉగాదిరాత్రి (కథల సంపుటం). ఆంధ్ర విశ్వవిద్యాలయములోను, London School of Economics లోను Ph.D. పట్టము పొందారు. ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయములలో 1970 వరకు అధ్యాపకులుగాను, Institute of Public Enterprise కు Director గాను పనిచేసి, 1982 వరకు న్యూయార్కులో UN Advisor గా ఉండి మన కార్యక్రమములకు ఆయన, ఆయన సతీమణి, శ్రీమతి చంద్రవతీ రమానాథం, కుమారుడు కృష్ణ వేమూరి, కుమార్తె వేల ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఎంతో సహాయం చేశారు. ఇంకొక కుమారుడు శశాంక టెక్సస్‌లో ఉన్నారు. గత రెండు సంవత్సరములలో London Business School లో అధ్యాపకునిగా పనిచేసి, ఈ సంవత్సరం నుండి Govt. of Kenya కు Advisor వెళ్ళుతున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయములో ఎన్నో సాంస్కృతిక కార్యక్రమములను నిర్వహించారు. Public Enterprise and Finance మీద సుమారు 25 పుస్తకములను ఎన్నో Research Papers ను ప్రచురించారు. ఈ మధ్య ఆయనను సన్మానిస్తూ, Hyderabad Open University Vice-chancellor, G. Ram Reddy గారి సంపాదకత్వంలో Frank Cass & Co, N.M. Tripathi Pvt Ltd. వారు Government and Public Enterprise, Essays in honour of Professor V.V. Ramanadham 6వ పుస్తకాన్ని ప్రచురించారు. ఆయన పెక్కు దేశములలో ప్రసంగించారు. సంగీత ప్రియులు, పాడగలరు కూడా. ఆయనకు Kenya లోనూ, భవిష్యత్తులోనూ శుభం చేకూరాలని కోరుతూ, ఆయన ఇలాగే తెలుగు రచనల ద్వారా తెలుగు వ్యాప్తికి దోహదం చేయగలరని ఆశిస్తున్నాను. — కె.ర

---

గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః / గురుస్సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమః ||


WITH THE BEST COMPLIMENTS FROM:

V E N K A T A S. G O R T I

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

**SAVE TAXES**

CONSULT

**DAMA VENKAIAH**

FOR

Tax Planning
Accounting Services
Tax Preparation
Audit Representation
IRA/KEOGH Plans
Personal Financial Planning
Deferred Annuities
Tax Advantaged Investments
Income Splitting Devices
Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

(212) 762-7173

01845 1284

# అడవి

## ఎలెక్షన్ల వేడితో కాలేజీ ఉడికిపోతోంది.

### "నీ ఓటు నాకే వెయ్యి! తెలిసిందా?" అంటూ అప్పడితో చెయ్యి కలిపాడు రాజా.

**'సరే' అన్నట్లు బెదురుగా తలాడించాడు అప్పడు. అప్పడు అన్నంత "తప్పుడు" పేరు గలవాడినీ. తన క్లాసులోనే చదువుతున్నా తన క్లాసుకి చెందనివాడినీ కూడా ఓటుకోసం దేబిరించాల్సి వచ్చినందుకు తల కొట్టేసినట్లుంది రాజాకి. ఇలాంటి వెధవలందరికీ కూడా ఓటెందుకు? పైగా ఈ అప్పడు షెడ్యూల్డ్ ట్రైబ్ వాడు! అంటే గిరిజనుడు! దారి తప్పి అడవిలో నుంచి నగరంలోకి వచ్చిన లేడిపిల్లలా బిత్తర చూపులు చూస్తుంటాడు**

అప్పడి చెయ్యి విడిచేసి. ముందుకు జరిగి లెక్కల మేష్టారి అబ్బాయి సుబ్బారావు చెయ్యి అందుకున్నాడు రాజా.

"ఈ అప్పడుగాడికి పుట్టగోచీ పెట్టి. చేతిలో బరిసె పెడితేనే బాగుంటాడు గుహ. పాంటూ షర్టూ వీడికి బొత్తిగా సూటవ లేదు!" అని నవ్వుతూ రహస్యంగా అని. "నీ ఓటు నాకే! ఓకే?" అన్నాడు చమత్కారంగా. అతను ఒక్కోసారి చమత్కారంగా మరోసారి ధిక్కారంగా. ఇంకోసారి కారం కారంగా మాట్లాడగలడు. నోరు గలవాడతను. ఆ నోటికి దమ్ముగా నోట్లు ఉంటాయతని దగ్గర. వాళ్ళనాన్న అదేదో ఊరికి సర్పంచ్. పంచ కట్టుకున్న సర్పంలా ఉంటాడని ప్రతీతి. మాటలతోనే కాటు వేస్తాడుట. ఆయన కొడుకైన రాజా ఇప్పుడిప్పుడే బుసకొట్టడం నేర్చుకుంటున్నాడు.

రాజా మాటలకి మొహమాటంగా నవ్వి. తల ఊపాడు సుబ్బారావు.

సుబ్బారావుని వదిలి మరో స్టూడెంటు దగ్గరి కెళ్ళాడు రాజా. "ఈ దబ్బారేకుల సుబ్బారావుగాడిదేముంది గానీ. జనార్దన్! ధనాధన్‌మని మీ ఓట్లన్నీ నాకే పడాలి! సరేనా?" అంటూ చెప్పడం మొదలెట్టాడు.

ఆ సంవత్సరం ఎన్నికలు చాలా భీభత్సమైన టెంపోలో జరిగాయి. రాజా ఒక్కడే పదివేలు ఖర్చు పెట్టాడని చెప్పుకున్నారు. "తాజ్‌మహల్ అందానికి. రాజా మీసేవకు" అన్న స్లోగన్‌తో కరపత్రాలు పంచి పెట్టాడు. ఆ కరపత్రాలమీద గాంధిగారి బొమ్మకూడా వేయించాడు. ఆ తర్వాత తన ప్రత్యర్థిని చాకుతో పొడిచి గాంధీ హాస్పిటల్లో వేయించాడు.

ఎలెక్షన్లో రాజానే గెలిచాడని వేరే చెప్పనక్కర్లేదు. "నోరు. నోటూ రెండూ ఉన్నచో ఓటు వచ్చును" అన్న నీతి సూక్తి అప్పుడతనికి మొదటిసారిగా అనుభవంలోకి వచ్చింది. ఆ తర్వాత రెండేళ్ళపాటు కాలేజీని ఇష్టారాజ్యంగా ఏలాడు రాజా.

ఇంటర్మీడియెట్ పూర్తికాగానే పుస్తకాల పురుగైనసుబ్బారావుకి ఇంజనీరింగ్‌లో సీటు వచ్చింది.

"రుబ్బి రుబ్బి ఇంజనీరింగ్‌లో చేరినా నువ్వేంసంపాదించగలవురాసుబ్బిగారాజాలా బతకాలంటే రాజకీయం బెస్టు! మీరందరూ ఇంజనీరింగ్‌లూ. మెడిసిన్లూచదివి నాకంటే ఏం పొడిచేస్తారో చూస్తా!" అన్నాడు రాజా- అకారణంగా వైరం పెట్టుకుంటూ. అతను ఫెయిలయ్యాడు.

అనుకోని ఈ దాడికి తెల్లబోయాడు సుబ్బారావు.

కానీ ఇంజనీరింగ్ కాలేజీలో తనతోబాటు రాజా కూడా చేరినప్పుడు మరింత తెల్లబోయాడతడు.

సర్పంచ్‌గారు పంచె ఎగదోసి. ఫెయిలయిన తన కొడుకుని మేలయిన మార్కులతో పాస్ చేయించడమే కాకుండా. ఇంజనీరింగ్‌లో చేర్పించగలిగారనీ. ఈ తెర వెనక భాగోతంలో "డబ్బు" 'ఉత్తమ పాత్రధారిణి' ప్రైజు కొట్టేసిందనీ. ఆ తర్వాత తర్వాత తెలిసింది సుబ్బారావుకి. కొడుకుని పెళ్ళిళ్ళ మార్కెట్‌లో అమ్మి. కట్నం రూపేణా ఇప్పుడు ఖర్చుపెట్టిన డబ్బుకి పదింతలు గుంజవచ్చునే దిలాసాతోనే సర్పంచ్‌గారు అంత శ్రమపడ్డారని కూడా తెలిసింది.

మళ్ళీ ఓ వెలుగు వెలిగాడు రాజా.

కానీ అప్పుడు ఏమయిపోయాడో ఎవరికీ అంతుబట్టలేదు. హఠాత్తుగా అదృశ్యమైపోయాడు అతను.

ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ఉండగానే చదువుమానేశాడు రాజా. అప్పటిదాకా అతను తండ్రికి భయపడి. రేజీగా కాలేజీకి వస్తుండేవాడు.

సర్పంచ్‌గారు టపాకట్టెయ్యగానే. "ఇంక ఆస్తి వ్యవహారాలు చూసుకోవాలి బ్రదర్!" అంటూ కాలేజీకి గుడ్‌బై కొట్టేసి. "చూస్కో నారాజా చూస్కో!" అన్న లెవల్లో ఆస్తిని "చూసుకోవడం" మొదలెట్టాడు రాజా. జార్ చక్రవర్తిలా బతికాడు కొన్నాళ్ళు. క్రమంగా "జారాగ్రేసర చక్రవర్తి" అన్న కీర్తి వచ్చింది రాజాకి. హాఫ్ బాటిల్ నీట్‌గా తాగి. తూలకుండా. ఎవర్నీ తూలనాడకుండా ఇంటికి చేరగల. చేవగల మొనగాడని ప్రతిష్ఠ వచ్చేసింది. ఒకానొక సమయంలో అతనికి రెండొందల జతల బట్టలూ. యాభై జతల పాదరక్షలూ ఉండేవని విడ్డూరంగా చెప్పుకున్నారు జనం.

చిచ్చుబుడ్డిలా వెలిగిపోయిన రాజా. అంత త్వరగానూ ఆరిపోయాడు. ఆస్తి మొత్తం కరిగిపోయింది.

ఈలోగా సుబ్బారావు ఇంజనీరింగ్ పట్టా పుచ్చుకొని. పొట్ట పోసుకునేందుకు ఉద్యోగం దొరక్క. చిన్న వర్క్‌షాపొకటి తెరిచాడు.

ఆ సంగతి తెలిసి. "వర్క్‌షాపు పెట్టాడా! వీడి బుద్ధి అంతకు మించి ఎదగదు! ఉత్త జంతువు!" అని ఈసడించుకున్నాడు రాజా.

చూడ్డానికి నిజంగానే వింత జంతువులా ఉంటాడు సుబ్బారావు. దట్టమైన కనుబొమ్మలతో అతని మొహం చింపాంజీలా ఉంటుంది. కోతిపిల్లకుండే యుక్తి. ఒంగోలు గిత్తకుండే శక్తి. గాడిదకి ఉండేంత ఓపికా అతనిలో ఉన్నాయి. చీమలాంటి కష్టజీవి అతను. "శ్రామికుడు" అన్న పదానికి బతికి ఉన్న ఉదాహరణలా ఉంటాడు. గ్రీజు అంటిన తోళ్ళలాంటి బట్ట లేసుకుని. డొక్కు సైకిలెక్కి తన ఇంటికి. వర్క్‌షాప్‌కి మధ్య ఆసులో కండెలా తిరుగుతూ ఉండేవాడు.

"వీడు జంతువని పొరబడ్డాను! ఛీ ఛీ! వీడు అంతకంటే హీనం! యంత్రాలమధ్య పనిచేసి వీడు ఓ యంత్రమైపోయాడు!" అని వ్యాఖ్యానించాడు రాజా.

యంత్రంలాగే పని చేసేవాడు సుబ్బారావు. అర్ధరాత్రి వరకూ వర్క్ జరుగుతూనే ఉండేది అతని వర్క్‌షాపులో. మొదట్లో సెకెండ్ హాండ్ సైకిల్‌మీద తిరిగిన సుబ్బారావు సంవత్సరం తిరక్కుండానే సెకెండ్‌హాండ్ మోటార్ సైకిల్ కొన్నాడు. దాని టైర్లు అరక్కుండానే సెకెండ్ హాండ్ కారు కొన్నాడు

అంచెలంచెలుగా పైకెళ్ళిపోవడం అంటే ఏమిటో సుబ్బారావుని చూస్తే అర్థమైపోతుంది. అతనికి తన వర్క్. వర్క్‌షాపూ తప్ప వేరే ధ్యాస లేదు. "ఈ సుబ్బారావుకి లక్ష్మిని తెచ్చిన వర్క్‌షాప్ నా మొదటి లవర్! నా భార్య సుబ్బలక్ష్మి నా రెండో లవర్ మాత్రమే!" అని ఒక రోజు భార్యతో జోక్ చేశాడు సుబ్బారావు.

ఆ జోకు వినగానే ఆమెకి దోకు వచ్చింది. అంటే అతని జోకు అంత దరిద్రంగా ఉందని కాదు అర్థం. అమ్మాయికి నెల తప్పింది. వేవిళ్ళు.

కొంచెం కుదటబడిన తర్వాత గారంగా అడిగింది సుబ్బలక్ష్మి. "హాయిగా ఇల్లు గడిచిపోయేందుకు సరిపోయేటంత సంపాదిస్తున్నారు. ఇంకా ఎందుకండీ రాత్రింబగళ్ళు హైరాణ పడిపోవడం!" అని.

"ఉహుం! అలా కాదు లక్ష్మీ! ఇంకా కష్టపడి పని చెయ్యాలి! పెద్ద ఫ్యాక్టరీ పెట్టెయ్యాలి! మనం పుష్కలంగా సంపాదించుకోవడంతో పాటు పదిమందికి ఉద్యోగం చూపించాలి. బీదరికాన్ని నడ్డిమీద తన్ని పారదోలెయ్యాలి! వీలైతే దేశాన్నినాలుగడుగులు ముందుకు లాక్కెళ్ళిపోవాలి!" అన్నాడు సుబ్బారావు ఆవేశంగా.

అనడంతో ఊరుకోలేదు. ఫ్యాక్టరీ పెట్టడానికి అనువైన స్థలం కోసం గాలింపు మొదలెట్టాడు. ఊరవతల ఉన్న రెండెకరాల బంజరు భూమి ఫ్యాక్టరీకి బాగా సూటవుతుందని తోచి వాకబు చేస్తే. అది రాజాది అని తెలిసింది. ఆ స్థలం తప్ప రాజాకి మరేమీ మిగలలేదని. ఆస్తి అంతా తగలేశాడని కూడా చెప్పారెవరో.

"ఈ స్థలం నాకు అమ్ముతావా రాజా?" అని అడిగినప్పుడు రాజా ఎగిరి గంతేసి. సుబ్బారావుని కావలించుకున్నంత పని చేశాడు. "ఇంతటి శుభవార్త చెప్పినందుకు నిన్ను విస్కీలో ముంచేస్తాను పద!" అన్నాడు సంతోషంగా.

సుబ్బారావుకి విస్కీ నేకాక. బీరు కూడా అలవాటులేదని తెలిసినప్పుడు వెక్కిరింపుగా నవ్వాడు రాజా.

"బీరుకూడా తాక్కుండా ఓరువాలనిండా దాస్తున్నావా డబ్బు? డబ్బు వెనకెయ్యడమే తప్ప నువ్వు ముందుకి పోవడం లేదన్నమాట!" అన్నాడు ఎకసెక్కెంగా.

ముప్పై వేలకి బేరం కుదిరింది. నెట్ క్యాష్ ఇచ్చేశాడు సుబ్బారావు. ఆ ముప్పయ్ వేలనీ ముప్పయ్ రోజుల్లో ఆర్పేశాడు రాజా. పక్షపాతం లేకుండా ఆ డబ్బుని రేసులకీ రేసుగుర్రంలాంటి అమ్మాయి రోసీకీ. 'రోసీ అండ్ మార్టినీ' అనే విదేశీ మద్యానికీ సమంగా పంచిపెట్టాడు.

స్థలం కొనగానే ఫ్యాక్టరీ నిర్మాణానికి చురుగ్గా ప్రయత్నాలు మొదలెట్టాడు సుబ్బారావు. లైసెన్సు కోసం నానా న్యూసెన్సు. న్యూసెన్సు అనిపించే అనవసరమైన బోలెడు ఫారమ్సు. ఫార్మాలిటీసూ పూర్తి చేశాడు. ఇంక షెడ్లు కట్టించాలి. మెషినరీ కొనాలి. లేబర్‌నీ. స్టాఫ్‌నీ ఏర్పాటు చేసుకోవాలి.

అప్పుడు మళ్ళీ ప్రత్యక్షమయ్యాడు అప్పడు. చేతిలో కాన్వాస్ బ్యాగ్ ఉంది. దీనంగా కనబడుతున్నాడు.

"రా! అప్పడూ! రా! ఎక్కడికెళ్ళిపోయావ్ ఇన్నాళ్ళూ?" అన్నాడు సుబ్బారావు ఆప్యాయంగా.

"మా నాయనకి ముళ్ళపంది ముల్లు దిగబడి చీముపట్టి ఎన్నాళ్ళకూ తగ్గలేదని కబురొస్తే నేను గూడేనికి వెళ్ళినా. నాయనకి కాలు కొట్టేశారు. ఇన్నాళ్ళూ అక్కడే ఉండిపోవాల్సివచ్చింది" అన్నాడు అప్పడు.

"అయ్యో! అలాగా!" అని సానుభూతి చూపించాడు సుబ్బారావు.

కొంతసేపు భారమైన నిశ్శబ్దం. తర్వాత వాతావరణాన్ని తేలిక చెయ్యడానికి అన్నాడు సుబ్బారావు. "ఏదీ? అప్పడూ! నీ జింక చర్మం సూట్‌కేసేదీ?" అన్నాడు.

"అది నెత్తిన బెట్టుకుని అడవిలో ఏరు దాటతా ఉంటే ఏరు పొంగి సూట్‌కేసూ దాంతోపాటు సర్టిఫికేట్లూ కొట్టుకబాయె! సర్టిఫికేట్ల కోసం కాలేజీకెళితే రేపురా. మాపురా అని తిప్పుతున్నారు. సర్టిఫికేట్లు లేకపోతే ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలో పేరు రిజిష్టర్ చేసుకోమన్నారు. రిజిష్టరు చేసుకోకపోతే ఉద్యోగం రాదు."

"అవును! చాలా ఇబ్బందే!"

"అన్నా! నువ్వు ఫ్యాక్టరీ పెడుతుండావంట! నాకేదన్నా ఉద్యోగం ఇప్పించి పుణ్యం కట్టుకో! లేకపోతే తిండికి జరక్క మలమల మాడిపోతా!" అన్నాడు అప్పడు.

"ఓ యస్! తప్పకుండా!" అన్నాడు సుబ్బారావు. "కానీ ఫ్యాక్టరీ కట్టాలంటే ఇంకాస్త టైం పడుతుందికదా! అప్పటిదాకా వర్క్‌షాప్‌లోనే ఏదన్నా పని నేర్చుకుంటూ ఉండు. సరేనా?"

అప్పడు బ్రహ్మానందభరితుడయ్యాడు. ఆ రోజు నుంచీ పగలంతా వర్క్‌షాప్‌లోనే పనిచేసి రాత్రిళ్ళు కూడా అక్కడే నిద్రపోయేవాడు. వేరే యిల్లు అద్దెకు తీసుకునే స్తోమతలేదు అతనికి.

హడావిడిగా ఫ్యాక్టరీ ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఇంకో తొమ్మిది పదినెలల్లో ఫ్యాక్టరీ ఒక రూపానికొస్తుందని లెఖ్ఖ వేసుకున్నాడు సుబ్బారావు.

కానీ ఆ లెఖ్ఖని "తప్పు" అని కొట్టేస్తూ లెఖ్ఖల మేష్టారైన సుబ్బారావు తండ్రి ఆకస్మికంగా మరణించాడు. సంవత్సరం తిరక్కుండానే కన్యాదానం చేస్తే సద్గతులు లభిస్తాయని చెప్పారు బంధుజనం. అంచేత చేతనయినంతగా తిరిగి. చెల్లెలికి సంబంధం కుదిర్చి పెళ్ళి చేసేశాడు సుబ్బారావు.

ఈ కారణాలన్నిటివల్లా ఫ్యాక్టరీపని ఒక సంవత్సరం వెనకబడింది.

అతను మామూలు మూడ్‌లోకివచ్చి. తన స్థలాన్ని చూసుకోవడానికి వచ్చేసరికి. అక్కడ కనబడ్డ దృశ్యం దిగ్భ్రమ కలిగించింది.

తన స్థలంలో బోలెడంతమంది జనం గబగబ అటూ ఇటూ తిరుగుతూ ఏవేవో పనులు చేసేస్తున్నారు. రేకులూ తాటాకులూ. టార్పాలిన్ ముక్కలూ అక్కడక్కడ పడివున్నాయి. వాటితో తయారయిన పది గుడిసెలుకూడా ఉన్నాయక్కడ.

ఖద్దరు లాల్చీ. పైజమా వేసుకుని. పెరిగిన గెడ్డంతో. పేదలపాలిటి పెన్నిధిగా. పీడితప్రజానీకానికి సరికొత్త ఆశాజ్యోతిగా అవతారం దాల్చిన రాజా. అక్కడ నిలబడి అజమాయిషీ చేస్తూ. గుడిసెలు వేయిస్తున్నాడు.

"ఏమిటిది?" అన్నాడు సుబ్బారావు బలహీనంగా.

రాజా సహనంగా నవ్వాడు.

"గుడిసెలు వేయిస్తున్నాను బ్రదర్!! గుండెలు కరిగేలా శ్రమించే కష్టజీవులకి గూడు ఏర్పరుస్తున్నాను."

"నా స్థలంలోనా?"

"వక్కా కేపిటలిస్టులా మాట్లాడకు! నీ ఫ్యాక్టరీ కంటే ముందు. తల దాచుకునే ఆశ్రయం ముఖ్యం మాలాంటి బీదవాళ్ళకి!"

రాజానా బీదవాడు!

సుబ్బారావుకి నోటమాట రాలేదు.

"కార్మికనాయకుడు రాజా-జిందాబాద్!" అని కేక లేశాడు-రాజా అనుచరుల్లో ఒకడు.

వెంటనే నినాదాలు మిన్నుముట్టాయి.

"ప్రజా నాయకుడు రాజా- జిందాబాద్!

"సుబ్బారావ్— ముర్దాబాద్!" వింటూ

ముసిముసిగా నవ్వాడు రాజా.

"నేను కోర్టు కెళతాను!" అన్నాడు— సుబ్బారావు, నిస్సహాయంగా మండి పడుతూ.

"తప్పకుండా వెళ్ళు!" అన్నాడు రాజా, చిద్విలాసంగా.

"ఏంటి రాజాసాబ్! ఏమంటున్నాడు ఈయన?" అంటూ వచ్చాడు సయీద్‌బేగ్. అతనికి మాంసం దుకాణం వుంది. కానీ అతను మేకలకంటే మనుషుల పీకలే ఎక్కువ కోసి వుంటాడని చాలామందికి తెలుసు.

రాజా చెప్పింది విని, సుబ్బారావువైపు తిరిగాడు సయీద్‌బేగ్. "ఎక్కువ తక్కువ మాట్లాడినావంటే నరికి కైమా కొడతా!" వార్నింగిచ్చాడు.

అక్కడ గుడిసెలు వెయ్యబోయే "బీద వాళ్ళు" ఎవరో సుబ్బారావుకి అర్థం అయింది.

కానీ—

సకలమైన అవలక్షణాలూ, స్వార్థ చింతనా తప్ప మరేమీ క్వాలిఫికేషన్లు లేని రాజా ప్రజా నాయకుడెలా అయ్యాడో మాత్రం అతనికి సుతరామూ అర్థంకాలేదు.

అతని మెదడు శూన్యమైపోయింది. తను కన్న కలలన్నీ తన కళ్ళముందే కల్లలయిపోతుంటే దిక్కుతోచనట్లు దిగాలుపడి నిలబడిపోయాడు సుబ్బారావు.

* * *

బాగా పొద్దుపోయాక, నిస్సత్తువుగా తన వర్క్‌షాప్‌కి తిరిగి వచ్చిన సుబ్బారావుకి దుప్పటి పరుచుకుని నిద్రకి ఉపక్రమించబోతున్న అప్పడు కనబడ్డాడు.

వెంటనే ఒక ఆలోచన తట్టిందతనికి. తన స్థలం రాజా ఆక్రమించుకున్నాడు. అది తనకి తిరిగిరావడం ఇంక దాదాపు అసంభవమే! కనీసం ఈ బీదవాడైన అప్పడికి అందులో ఒక వంద గజాల స్థలం వారికి పాకవేసుకోగలిగితే— కొంచెంలో కొంచెమయినా తనకి తృప్తి మిగులుతుంది.

"రాజా బీదవాళ్ళకోసం ఊరవతల గుడిసెలు వేయిస్తున్నాడు. నువ్వూ వెళ్ళి ఒక పాకవేసుకో అప్పడూ!" అన్నాడు సుబ్బారావు, కొద్దిగా కంపిస్తున్న గొంతుతో.

అమాయకుడైన అప్పడు కొండంత ఆశతో పరుగెత్తి వెళ్ళాడు.

తెల్లారిన తర్వాత ఈసురోమని కాళ్ళీడ్చుకుంటూ తిరిగివచ్చాడు.

"అక్కడ గుడిసెలు వేయిస్తోంది నాలాంటి బీదోళ్ళకోసం కాదన్నా! ఐదొందల రూపాయలు కడితేనే యాభై గజాల స్థలం ఇస్తున్నాడంట రాజా. ఇప్పటికే ఇరవై మంది కట్టేసినారంట! ఇంక లాభం లేదంట!" అన్నాడు.

"రెండు ఎకరాల్లో ఇరవై గుడిసెలేనా పట్టేది?" అన్నాడు సుబ్బారావు చిత్రంగా.

అయిదారు నెలలు గడిచాయి. మెల్లి మెల్లిగా విషయాలు బయటపడ్డాయి.

ఆ రెండు ఎకరాల్లో మచ్చుకి ఓ పాతిక గుడిసెలు మాత్రం వేయించాడుట రాజా. అప్పడులాంటి నిజమైన పేదలకు, ఐదొందలు కూడా కట్టలేని నిర్భాగ్యులకు అందులో పదిగజాల స్థలం కూడా దొరకలేదు. మిగతా స్థలమంతా ఖాళీగానే ఉండిపోయింది.

క్రమక్రమంగా గుడిసెలకి అటుపక్కా, ఇటుపక్కా 'పక్కా' కాంక్రీటు బిల్డింగులు లేచాయి. ఒక బ్రాకెట్టు దుకాణం. ఒక 'బ్రా' కట్టే అమ్మాయిల దుకాణం. ఒక క్లబ్బు— దానిలో జూదం అనే జబ్బు-వృద్ధి చెందాయి.

రాజా, అతని 'సర్కిల్'కి చెందిన ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరూ, నరభక్షకులుగా మారిన కొంతమంది రక్షక భటులూ, వారు పోషించే ఆస్థాన రౌడీలూ కలిసి, ఆ లొకాలిటీని పెద్ద అవినీతి కేంద్రంగా మార్చేశారు.

"పోన్లే అన్నా! రాజాలాంటివాళ్ళు జనాన్ని దోచుకు తింటున్నా, నీలాంటి వాళ్ళు నూటికీ కోటికీ ఒక్కళ్ళున్నా చాలు న్యాయం నిలబడుతుంది! నీ వర్క్‌షాపులో పని చూపించబట్టి ఏదో రెండుపూట్లా ముద్ద మింగుతున్నాం మేము" అన్నాడు అప్పడు.

అప్పడు అలా కృతజ్ఞతాపూర్వకంగా మాట్లాడుతూ వుండగానే, ఒక రిజిస్టర్డ్ లెటర్ ఇచ్చి వెళ్ళాడు పోస్ట్‌మేన్. అది ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసునుంచి కటువైన భాషలో సుబ్బారావుకి నోటీసు.

"మీ వర్క్‌షాపులో ఫలాని ఫలాని ఉద్యోగాలు వున్నా కూడా నిబంధనల మేరకు మీరు వాటిని ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజివారి దృష్టికి తీసుకురాలేదు. మాకు నోటిఫై చెయ్యకుండానే లేళ్ళ అప్పడు మొదలుగాగల కొంతమందిని మీ వర్క్‌షాపులో నియమించినట్లు తెలియవచ్చింది. ఫలాని రూలు, ఫలాని సెక్షను కింద, మిమ్మల్ని ఎందుకు ప్రాసిక్యూట్ చేసి చర్య తీసుకోరాదో సంజాయిషీ ఇవ్వవలసిందిగా కోరడమైనది."

"థూ!" అని ఉమ్మేశాడు అప్పడు కసిగా. "అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కు తిననివ్వదు అన్నట్టుంది అన్నా ఇది! గవర్నమెంటు పెట్టిన రూల్సు మనకి సాయంగా వుండాలేగానీ, ఆ రూల్సే రాళ్ళ కర్రల్లా మనకాళ్ళు విరగ్గొట్టి ముందుకు పోనీయకుండా అడ్డంపడకూడదు. సర్టిఫికేట్లు ఇమ్మంటే కాలేజీవాళ్ళు ఇవ్వరు! అవి లేకుండా ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీవాళ్ళు రిజిస్టర్ చేసుకోరు! రిజిస్టర్ చేసుకోకుండా ఉద్యోగం రాదు! ఎవరైనా ఉద్యోగం ఇచ్చినా అది నేరం! బాగుందన్నా ఇది చాలా బాగుంది! ఉద్యోగాలు ఇప్పించడంకోసం పెట్టిన ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి నిజానికి సైంధవుడిలా మారి ప్రతి ఉద్యోగానికీ అడ్డం నిలుస్తోంది!" అంటూ చకచక తన సామాన్లన్నీ కాన్వాస్ బ్యాగ్‌లో కుక్కెయ్యడం మొదలెట్టాడు.

"ఎక్కడికి వెళుతున్నావ్ అప్పడూ?" అన్నాడు సుబ్బారావు నిస్పృహగా.

"నేను మా గూడేనికి వెళ్ళిపోతానన్నా! సిటీకంటే సీకటి అడవే నయం! ఇక్కడున్నంత అయోమయం, అన్యాయం అడవిలో కూడా లేదన్నా! మనుషులకంటే జంతువులే మెరుగు! అక్కడా చిరతలూ, పెద్దపులులూ తమకోసం కొంతస్థలం ఆక్రమించుకుంటూనే ఉంటాయి. అయితే అవి తమకి కావలసినంత స్థలం మాత్రమే ఆక్రమించుకుంటాయన్నా! ఇక్కడో! రాజాలాంటివాళ్ళు ఊరంతా తామే ఆక్రమించుకోవాలని చూస్తుంటారు"

కళ్ళార్పకుండా అప్పడినే చూస్తున్నాడు సుబ్బారావు.

అల్లూరి సీతారామరాజు మళ్ళీ పుట్టినట్లు అదోరకమైన తేజస్సు కనబడుతోంది అప్పడిలో. అన్నీ అర్థంచేసుకున్న జ్ఞానిలా ఉన్నాడతను.

"అడవిలో జంతువులు ఆకలేస్తే అది తీరడానికి సరిపోయేంత ఆహారమే తింటాయి అన్నా! అంతేగానీ ఆకలిగా ఉందని అడవంతా మేసెయ్యదు జింక! ఆకలిగా ఉందని అడవిలో ఉన్న జంతువులనన్నిటినీ చంపెయ్యదు పులి! నిజానికి జంతువుల్లో ఉన్నంత న్యాయం మనుషుల్లో లేదన్నా!"

నిశ్చలంగా చూస్తున్నాడు సుబ్బారావు.

"పైగా ఇంకో సంగతి తెలుసా అన్నా, పులిని దాని గబ్బునిబట్టి, దానిమీద ఉన్న చారలని బట్టి గుర్తుపట్టి మన జాగ్రత్తలో మనం ఉండొచ్చు. ఇక్కడలా కాదు! పులులు మేక వన్నెతో, మేలురకం సెంటు పూసుకుని మనతో పూసుకు పూసుకు తిరుగుతుంటాయి.

అందుకని అడవే బెటరు సుబ్బారావన్నా! అక్కడా దారికడ్డంగా పిచ్చి తీగెలూ, ముళ్ళ డొంకలూ ఉంటాయిగానీ దానిలోనూ ఒక క్రమం ఉంది. కానీ ఈ కాంక్రీటు బిల్డింగుల అడవిలో అక్రమమే తప్ప క్రమం లేదు! అన్యాయమే తప్ప న్యాయం లేదు! నేను వెళ్తాను అన్నా!" అంటూ దూరమైపోయాడు అప్పడు.

HOME VIEWING HAPPINESS FROM

Hvi

Home Video (India) Pvt. Ltd.

FOR BEST QUALITY ORIGINAL

VIDEO CASSETTES

OF HINDI & REGIONAL FILMS

Sole Distributors for
North America:
N. SETHIA (N.Y.), INC.
310 Madison Av. Suite 704
New York, NY 10017.
(212) 557-1114/1115

018451284

GREETINGS

FOR

THE TELUGU FINE ARTS SOCIETY

from

G O M A C H A N D R A

TRAVEL AGENT

Please contact me for all your domestic and international travel needs for excellent, courteous and efficient services at BARGAIN PRICES.

Telephone:

(212) 725-2496 11 A.M. - 5 P.M.

(212) 478-9208 7 A.M. - 9 A.M.

018451284

# సంగీత మూర్తి త్రయము

— రచన: శ్రీమతి రాణి అంబ
ఫ్లషింగ్, న్యూయార్క్.

## త్యాగరాజస్వామి:

శ్రీ త్యాగరాజ స్వామి వారు సర్వజిత్ నామ సంవత్సరము వైశాఖ శుద్ధ షష్ఠి సోమవారము, మే 4వ తేదీ 1767వ సంవత్సరములో తిరువారూరులో జననమొందినారు. తల్లిదండ్రులు శాంతమ్మ, రామబ్రహ్మము గారలు. ములకనాటి తెలుగు బ్రాహ్మలు, భరద్వాజ గోత్రము. వీరి తాతగారు గిరిరాజకవి. వీరి పూర్వీకులు కర్నూలు జిల్లా, కంభం తాలూకా కాకర్ల గ్రామమునుండి తంజావూరికి వలస వెళ్ళినారు. త్యాగయ్య విద్యార్జనకై తిరువయ్యారికి వెళ్ళిరి. అచ్చట సంస్కృతము, వేదములు, తెలుగు నేర్చిరి. శ్రీ శొంఠి వెంకట రమణయ్యగారివద్ద సంగీత విద్యాభ్యాసము గావించిరి. చిన్నతనములోనే తండ్రిమరణము తరువాత జరిగిన భాగపరిష్కారములలో శ్రీ త్యాగయ్యగారికి శ్రీ సీతారామలక్ష్మణ విగ్రహములు వచ్చెను. ఆ విగ్రహములను అతి శ్రద్ధతో, అమిత భక్తితో పూజిస్తు ఉంఛవృత్తి నవలంబించి అతి సామాన్య జీవనము చేయుచూ, అనన్య సామాన్యమైన అపూర్వ రాగములలో తన యిష్టదైవమైన శ్రీరాములపై కీర్తనలను పాడిరి. 96 కోట్ల నామ జపమైన పిదప శ్రీరామ సాక్షాత్కారము పొందినారు. సుమారు 24 వేల కృతులను రచించిరి. ఎందు వివిధ పుణ్యక్షేత్రములను దర్శించినప్పుడు పంచరత్నములను వ్రాసిరి. కొవ్వూరు సుందరేశ్వరునిపై: 1. "నమ్మినవచ్చిన" – కళ్యాణి, 2. "కోరి సేవింపరారే" – ఖరహరప్రియ, 3. "శంభో మహాదేవ" – పంతువరాళి, 4. "ఈ వసుధ నీ వంటి" – శహాన, 5. "సుందరేశ్వరుని" – శంకరాభరణము. తిరువత్తియూరు త్రిపురసుందరిపై: 1. "సుందరీ నిన్ను" – బేగడ, 2. "సుందరి నీ దివ్య రూపము" – కళ్యాణి, 3. "దారిని తెలుసుకొంటి" – శుద్ధసావేరి, 4. "సుందరి నిన్ను వర్ణింప" – ఆరభి, 5. "కన్నతల్లి నీవు" – సావేరి; ఘనరాగ పంచరత్నములు: 1. "జగదానంద కారక" – నాట, 2. "దుడుకుగల" – గౌళ, 3. "సాధించెనే" – ఆరభి, 4. "కనకనరుచిరా" – వరాళి, 5. "ఎందరో మహానుభావులు" – శ్రీ; శ్రీ స్వామి వారి రచనలు ద్రాక్షాపాకము వారి జీవిత చరిత్ర సంక్షేపింప నలవికాదు. వీరు 80 సంవత్సరములు జీవించిరి. పుష్య బహుళ పంచమి నాడు పరమపదించిరి. నిర్యాణమునకు ముందు సన్యాసాశ్రమము తీసుకున్నారు. వీరు తెలుగులో కీర్తనలను రచించినను, తమిళ, కన్నడ, మలయాళ భాషలవారు అతి శ్రద్ధతో సంగీతము నేర్చుకుని, భక్తిశ్రద్ధలతో పోషించుచున్నారు.

## శ్యామశాస్త్రి

శ్రీ శ్యామశాస్త్రిగారు తిరువారూరు అను గ్రామమున కృత్తికా నక్షత్రమున విశ్వనాథ అయ్యరు గారికి 1762వ సంవత్సరములో జన్మించిరి. వీరు తెలుగునందు, సంస్కృతమునందు పండితులు. తన మేనమామ యొద్ద సంగీతము నభ్యసించిరి. వీరి 18వ యేట తల్లిదండ్రులతో తంజావూరు చేరుకొనిరి. అచ్చట ఆంధ్రపండితులైన సంగీతస్వామి యను సన్యాసి కాశీనుండి దక్షిణదేశయాత్రకు వచ్చి, అది చాతుర్మాస్యము గాన తంజావూరులోనే ఆ నాలుగు నెలలు వుండిపోయిరి. అప్పుడు ఒక దినమున శ్యామశాస్త్రి గారి యింట్లో భిక్ష జరిగెను. భిక్ష జరిగిన వెనుక శాస్త్రిగారి తండ్రి, తమ కుమారుని ఆ సన్యాసికి చూపి, ఆశీర్వదించమనిరి. ఆయన శ్యామశాస్త్రిని చూసిన వెంటనే గొప్ప పండితుడు కాగలడని గ్రహించి, తాళశాస్త్రము, రాగశాస్త్రములను నేర్పించిరి. కాశీకి తిరిగి వెళ్ళునప్పుడు గాంధర్వ విద్యాగ్రంథములనిచ్చి, నీవు సంగీత శాస్త్రము సమగ్రముగా నభ్యసించితివి, తంజావూరు ఆస్థాన విద్వాంసుడైన పచ్చిమిరియము ఆది అప్పయ్య గారి సంగీతమును తరచు వినుము అని చెప్పివెడలిరి. గురువాక్యానుసారము భక్తి, శ్రద్ధలతో సంగీతమును విని, ఆది అప్పయ్య గారి శుశ్రూష చేసి ఆయనచేత ఆప్యాయముగా "కామాక్షి" అని పిలిపించుకొనిరి. వీరు మధురకు వెళ్ళినప్పుడు మీనాక్షిదేవి పై నవరత్నమాలికను పాడిరి. శాస్త్రిగారి రచనలు కదళీపాకము. వీరికి ఆనందభైరవి రాగము కడు యిష్టము. ఆ రాగమున పెక్కు కృతులను రచించిరి. సాధారణముగా చాపు తాళములో స్వరజతులను ఎక్కువగా వ్రాసిరి. భార్యమరణానంతరము, ఆరవ రోజున 65 సంవత్సరముల వయస్సున, వ్యయ సంవత్సరము, మకరమాస శుక్ల దశమినాడు మధ్యాహ్నము 3 గంటలకు, ఫిబ్రవరి 6, 1827న నిర్యాణమందిరి.

## ముత్తుస్వామి దీక్షితులు

సంగీత త్రిమూర్తులలో చిన్నవారు, వెంకటమఖి వంశస్థులు. శ్రీ ముత్తుస్వామి దీక్షితులు కృత్తికా నక్షత్రమున మార్చి 24, 1776 లో జన్మించిరి. తంజావూరు జిల్లాలోని వైదీశ్వరన్ కోయిల అను క్షేత్రములోని శ్రీ ముత్తుకుమార స్వామి వారి అనుగ్రహమున పుట్టినందున వీరికి ముత్తుస్వామి అను నామధేయమివ్వబడినది. దీక్షితులకు చిన్నతనముననే వివాహమయ్యెను. కానీ వారు ఎల్లప్పుడు భగవద్ధ్యానమున మునిగియున్నందువల్ల వారికి మరొక పెండ్లి చేసిన యీ పరధ్యానము తగ్గుననే ఊహలో రెండవ పెండ్లి యొనరించిరి. కానీ వీరు ఎల్లప్పుడు భగవద్భక్తిలో మునిగియుండిరి. వీరి తండ్రిగారు అగు రామస్వామి దీక్షితుల సంగీతము విని ముగ్ధులై మనలి ముత్తుకృష్ణ మొదలియారు అను జమీందారు వారిని "మనలి"కి రమ్మనగా వారు వెళ్ళి అక్కడనే స్థిరపడిరి. ఆ సమయమున చిదంబరనాథ యోగి యను సంగీత విద్వాంసులు రామస్వామి దీక్షితులతో కొన్ని నెలలు గడిపిరి. వారు కాశీకి వెళ్ళునప్పుడు తమతో ముత్తుస్వామి, వారియిద్దరు భార్యలతో సహ తీసుకవెళ్ళిరి. అచ్చట ముత్తుస్వామి వారికి యతీంద్రులు శ్రీవిద్యా ఉపదేశమొనరించిరి. ఐదు సంవత్సరముల పాటు ఆ మంత్రమును జపించిన పిదప యతీంద్రులు శ్రీ ముత్తుస్వామి వారిని మంత్రసిద్ధి అయినదని చెప్పి తమ వూరికి వెళ్ళవచ్చుననిరి. కానీ దీక్షితులు "వాక్సిద్ధి అయినది" అని తెలియుట లేదనిరి. అప్పుడు యతీంద్రులు "రేపు నీవు గంగలో మోకాలు నీటిలో నిలబడి, రెండు చేతులు నీళ్ళలో పెట్టి ఏది కావలయునని ధ్యానింతువో అది నీ చేతిని ఆకాశమున కెత్తగనే లభించును" అనిరట. మరునాటి రోజున వీణను కోరుకుని చేతులు ఎత్తగనే అది వారికి లభ్యమయినదట. సాధారణ వీణ కంటె చిన్నదిగా యుండి, ముఖము పైకి వంచబడి యుండెనట. ఇప్పటికీ యీ వీణ దీక్షితుల వంశీయుడైన బాలస్వామి దీక్షితుల వద్ద యున్నదట.

ముత్తుస్వామి దీక్షితులు దక్షిణదేశమున తిరుత్తణికి వచ్చి కొండ మీద గర్భగుడిలో ఎదురుగా కూర్చుని ధ్యానము చేయుచుండగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి మహాపురుషుని వేషములో సాక్షాత్కరించి ఆయన నోటిలో కలకండముంచి వేసిరట. ఆ సమయమునుండి దీక్షితులు సంగీత కవనము చేయ మొదలిడిరి. వారి మొదటి కృతి మాయామాళవగౌళ రాగం, ఆదితాళములో "శ్రీనాథాది గురుగుహ". రెండవ కృతి ఆనంద భైరవిలో, రూపక తాళం – "మానస గురుగుహ".

ముత్తుస్వామి దీక్షితులకు "శుద్ధమద్దళం తంబియప్పన్" అను ఒక శిష్యుడు వుండెనట. అతనికి భరింపరాని కడుపునొప్పి యుండెనట. కొందరు జ్యోతిష్కులు అతనికి శని, గురు గ్రహములు బాగు లేవని చెప్పగా వారు అఠాణాలో బృహస్పతే యను, యదుకుల కాంభోజిలో దివాకరతనయం అను రచించిరి. ఈ కృతులను తంబియప్పన్ కొన్నిసార్లు పాడగా కడుపునొప్పి పోయెనట. వారు నవగ్రహ కీర్తనలను, అభయాంబా నవావర్ణములను, షోడశ గణపతి కృతులను రచించిరి.

వీరి నిర్యాణ దినమున శిష్యులందరినీ పూర్వీకళ్యాణిలో "మీనాక్షి మేముదం" అన్న కృతిని పాడమని, మీనలోచని పాశమోచని అన్నచోట రెండుసార్లు పాడగా రెండవసారి పాడి ముగించునప్పటికి దీక్షితులు రెండు చేతులను పైకెత్తి ఉంచి "శివేపాహి" అని చెప్పి, 1835 సంవత్సరమున తులా కృష్ణ చతుర్దశి నాడు పరమపదించిరి. వీరు సుమారు 300 కృతులను రచించిరి. వీరు ఏ రాగమునందు కృతిని రచించిరో ఆ రాగము పేరు సాహిత్యములో యిమిడ్చిరి.

## ABOUT DIET:

BY: DR. K.V. RAO
FLUSHING, NY

Some people claim "I don't eat that much, but still I gain weight"etc. The principle of gaining weight is just like any banking. Only difference is, one is in dollars the other is in fat. Everytime you put in more money and spend less, the money in the bank grows, so also, when somebody eats, but does not spend THAT MUCH of energy(e.g., in excercise), the extra calories in the food eaten become converted to fat and they gain weight!

Slow eaters can gain weight as much as fast eaters.

Eating 'junk' food, tasting 'samples' while cooking - are two of the most common causes of gaining weight, apart from lack of excercise. Simple walking (e.g., walking up and down the steps a couple of times, household work, going to train station etc) may not be enough "expenditure" of energy against the food consumed; and if so, one can still gain weight.

Honey is more nutritious, but NOT nourishing than cane sugar, weight for weight. Nutritious because it has some natural vitamins. Some people take honey, vitamins, fruits in addition to their food. This combination is undoubtedly "super-vitaminising" themselves, but thank God, 99% of the water soluble vitamins taken this way go out in urine and are wasted.

One can get "overdose" on Vit A or/and D and get a lot of problems, including loss of hair, headache, stones in kidney etc.

Of course, you have the famous and fast selling Vit E. There is NO PROVEN good about it so far ! Only the manufacturers are well benefitted !

Interstingly, chicken meat has more protein (and so nutritious) cost wise than any other meat(s), including hot dogs (which has more fat and so more nourishing - calorie wise)

శరీరానికి వ్యాయామం ఎటువంటిదో
మనస్సుకు పఠనం అటువంటిది

*Body needs physical Exercise*
*Mind needs Reading Exercise*

నవ్వండి - నవ్వించండి:

1. ఒక పల్లెటూరి ఆసామి : "ఈ రోడ్డు ఎక్కడికి వెళ్తుందండీ?"
మరొక పట్నం మనిషి : "నా చిన్నప్పట్నుంచి చూస్తున్నాను. ఈ రోడ్డు ఎక్కడికీ వెళ్ళదు. ఇక్కడే వుంది!"

— ప్ర.సు.శ

అమెరికా నుండి వస్తే మాత్రం ఇలా మా నాన్నగారికి
అసలు తెలుగు తెలీదనుకుని ఏదేదో ఎందుకు
వాగారండి.......




For your dining pleasure

Visit

INDIA RESTAURANT
VEENA
(212)
672-0100
VEGETARIAN & NON-VEGETARIAN CUISINE
VEENA THALI ...ONLY $4.95
75-14 BROADWAY, ELMHURST
QUEENS, NEW YORK 11373

closed on mondays

(212) 672-0100

02845 0185

## CAN YOU SOLVE THESE? - BY DR. K.V. RAO

1. Two clocks have been set up at exact same time. One has a tendency to gain one minute every hour, while the other looses one minute every hour.
Assuming each will continue to lose or gain time at the same rates, can you calculate and tell when will both clocks show the same time again ?

2. Move and just relocate just one match to correct the statement :

VI - IV = IX

Example : VI + IV = X
Give another example !

3. A pizza shop offered a free pizza to anyone who can cut the circular pizza into 8 pieces with THREE cuts only, and without bending or folding it or removing from the pan Can you try ?

4. Can you name the country which uses the following currency ?
a. Mark b. Yuan c. Franc d. Yen
e. Krone f. Lira g. Drachma
h. Sol i. Baht. j. Peso k. Ruble
l. Pound m. Guilder n. Peseta
o. Riyal p. Dinar q. Cruzeiro
r. Dollar s. Shekel t. Zloty.
u. Rupee v. Escudo w. Bolivar.
x. Krona y. Schilling z. colon.

5. "Dollar" is the currency in many countries. Can you name them ?

ANSWERS ON Page 11

## HINDU TEMPLE CALENDAR:

**March**
2nd అమావాస్య
13th ఏకాదశి
16th కామదహనం
17th పూర్ణిమ
28th ఏకాదశి

**ఏప్రిల్**
1st అమావాస్య
2nd ఉగాది - శ్రీరామనవమి ఉత్సవములు ప్రారంభం
10th శ్రీరామనవమి - సీతకళ్యాణం
12th ఏకాదశి
13th తమిళ సంవత్సరాది
14th శ్రీరామపట్టాభిషేకము, 15th పూర్ణిమ
26th ఏకాదశి
30th అమావాస్య.


# TAJ MAHAL
## BOUTIQUE & SUPERMARKET
4811 Stelton Road
South Plainfield, New Jersey 07080
**201-753-0620**

Opposite Japan Saree Palace, Piscataway, New Jersey

ONE STOP SHOPPING CENTER

Quality Groceries, Telugu Audio Cassettes, More than 90 Telugu Video Movies, Largest Selection of quality sarees at very Competitive Prices.

**HOURS: Tuesday to Saturday 12:00 to 8:30 P.M.**
**Sunday 12:00 to 7:00 P.M.**
**CLOSED MONDAYS**

03845 0884


## చమత్కార కవిత్వము

ఆ.వె. పాలసంద్రముపైన పవ్వళించిన స్వామి
గొల్లయిండ్ల పాలు కోరనేల
ఎదుటివారి సొమ్ము ఎల్లవారికి తీపి
విశ్వదాభిరామ వినురవేమ.

ఆ.వె. కనకమృగము భువిని లేదటంచెరిగియు
ఆలికోర్కె దీర్ప అడవికేగె
తెలివిలేనివాడు దేవుడెట్లాయెరా
విశ్వదాభిరామ వినురవేమ.

కం॥ ఆడిన మాటను దప్పిన
గాడిద కొడుకంచు దిట్టగా విని ఓయ్యో
వీడా నాకొక కొడుకని
గాడిద యేడ్చెం గదన్న ఘన సంపన్నా!

ఈ శీర్షిక క్రింద రచనలు, కవితలు రావాలి. ప్రయత్నించి సాధించండి!!


# Happy New Year Compliments of

# Burra International, Inc.
**Investment • Marketing • Consulting**

## 7 West 18 Street
## New York, NY. 10011

## వార్తలు:

1. మన సంఘం సభ్యులు శ్రీ దామో వెంకయ్య గారికి వెంట్రుక వాసిలో ప్రమాదం తప్పింది. మార్చి 3వ తేదీన Elmhurst లో ఒక Building పని మీద వెళ్ళినప్పుడు పలువురి సమక్షంలో ఇద్దరు దుండగులు డబ్బు కోసం పిస్టల్ పేల్చారు. గుండు శ్రీ వెంకయ్య గారి కళ్ళజోడు ఫ్రేముకు తగిలి ముక్కు ప్రక్కనుంచి వెళ్ళింది. హాస్పిటల్ లో రెండు రోజులు ఉన్నారు. ప్రమాదం నుండి తేరుకున్నారు. ఇటువంటి ప్రమాదాలు ఎవరికీ సంభవించకూడదని ప్రార్థిస్తున్నాము.

2. శ్రీ వెంపటి చిన్నసత్యం కూచిపూడి ఆర్ట్ అకాడెమీ, మద్రాసు బృందం ఏప్రిల్ నుండి జూన్ వరకు అమెరికా పర్యటిస్తున్నది. April 21,1984 న్యూయార్క్ లోనూ, June 23,84 న్యూజెర్సీ లోనూ ప్రదర్శనలు ఇస్తున్నారు. వివరములకు TANA Cultural Committee Vice-chairperson: Dr.K.V.Rao (212) 886-4647 సంప్రదించండి.

3. April 27,28 తేదీలలో పిట్స్‌బర్గ్‌లో TANA, Telugu Scientists in America Seminar/Workshop జరుగుతున్నది. వివరములకు: Mr. Chinna Rao Mokkapati (412) 856-9493 సంప్రదించండి.

4. ఏప్రిల్ 8న న్యూయార్క్ హిందూ దేవాలయములో శ్రీమతి కౌశల సోమంచి గారి గాత్ర కచ్చేరి జరుగనున్నది. ఎక్కువ సంఖ్యలో పాల్గొనగలరని కోరుతున్నాము. సమయం: మధ్యాహ్నం 12 - 1.30 P.M.

---

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A Non-profit Organization)

# తెలుగు కళా సమితి

### MEMBERSHIP APPLICATION FORM

Member: Mr/Mrs. Dr/Ms. ________________ ________________
Last First

Spouse: Mr/Mrs. Dr/Ms. ________________ ________________
Last First

Children/ Date of Birth ________________ ________________
________________ ________________
________________ ________________

Address: ________________________________
No./Street/Apt. No.
________________________________
City/State/Zip Code

Phone: ________________________________

Occupation: ________________ ________________
Member's Spouse's

I do not have any objection to publish MY NAME/ SPOUSE'S NAME/CHILDREN'S NAME/CHILDREN'S AGES/ ADDRESS/PHONE NUMBER/MY OCCUPATION/SPOUSE'S OCCUPATION in your annual membership directory.

Date ________________ Signature ________________

---

Membership: ( ) Life $100.00, ( ) Family $15/yr.
( ) Single $10/yr, ( ) Student $5/yr.

Children above 18 and working should obtain separate membership.

Mail Checks to: Dr. R.K. Jonnada
77 Hillcrest Avenue
Morristown, NJ 07960

Phone: (201) 267-1764

---

5. మిత్రులు, స్టోనీబ్రూక్ లో ఆచార్యులు, డా. దుర్గాప్రసాద్ వారణాసి గారు రచించిన శతకమును ఆంధ్రప్రదేశ్‌లో INTERNATIONAL TELUGU INSTITUTE వారు ముద్రించినారు. ఆయనను శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం (హైదరాబాదులో) అంతర్జాతీయ తెలుగు సంస్థ అధ్యక్షులు శ్రీ వందేమాతరం రామచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవులు దాశరథి సమక్షంలో సన్మానించారు. ఆ సమయములో వారు "అమెరికాలో తెలుగు" అన్న అంశంపై అనర్గళంగా ప్రసంగించారు. డా. వారణాసి గారికి మన సంస్థ తరఫున అభినందనలు అందచేస్తున్నాం.

6. కర్ణాటక సంగీత సమాఖ్య ఈ సంవత్సరం P.S. నారాయణస్వామి గాత్ర కచ్చేరీలను, Mandolin Srinivasam, Mandolin కచ్చేరీలను ఏర్పాటు చేయబోతున్నది.

---

## INTERESTING INVENTIONS

Cross-word puzzles first appeared on December 21st, 1913 in the Sunday Fun section of a New York paper (now defunct) called New York World. It was conceived by one Arthur Wynne and thus set up the multi-dollar business of publishing crossword puzzles, the most interesting, fascinating and challenging pastime for everyone. He never sought or received any profit from this "discovery".

# మనిషీ రాక్షసీ

—రావి కొండలరావు

ఒక చిన్న గ్రామం కంటే చిన్న కుగ్రామంలో పదాలు పాడుకుంటూ బిచ్చం ఎత్తుకునే దాసరి ఒకడుండేవాడు. తొలికోడి కూతతో లేచి, ఒంటితీగ వాద్యం ఒక చేతిలోనూ, భిక్షా పాత్ర మరో చేతిలోనూ తీసుకుని బయల్దేరేవాడు. దగ్గర గ్రామాల్లో తిరిగి తిరిగి దొరికినదో అందినదో తీసుకుని కోడి నిద్ర వేళకి తన కుగ్రామం చేరుకునేవాడు. తను తెచ్చింది భార్య చేతికిస్తే పిల్లలూ అతనూ భార్యా కూచుని తినేవారు.

అలా వుంటూ వుండగా ఒక రాత్రి, వెల్తురు బొత్తిగా లేని ఒక అమావాస్యనాటి రాత్రి ఒక నక్క, దాసరి ప్రక్క గుడిసెలో జొరబడి అక్కడి కోడిపుంజుని పట్టుకుంది. కోడిపుంజు 'కొక్కొక్కొక్కొ' అని అటూ ఇటూ పరుగెత్తి గట్టిగా కూసింది. ఆ కూతకి దాసరి లేచాడు. తెల్లవారవస్తోంది కాబోలనుకుని లేచి, యధావిధిగా భిక్షకి బయల్దేరాడు.

రాత్రి-అందులోనూ అమావాస్యరాత్రి. దారీ తెన్నూ తెలియడం లేదు. దాసరి దారి తప్పాడు. ఆ తప్పటంలో శ్మశానంలో కొచ్చిపడ్డాడు కాలికేదో తగిలింది. దాసరి అశపోతు కాదు డబ్బు మూట కాబోలని గభాలున వంగి, ఛటుక్కున తగిలిందాన్ని పైకి తియ్యలేదు. ఏ రామోగావును. తక్కిన వాళ్ళకాళ్ళకి తగిలి బాధించ కూడదనీ, దాన్ని తీసి దూరంగా విసిరెయ్యాలనీ మెల్లిగా తీసి చూశాడు. చూస్తే అదొక పుర్రె! మదంతో బలిష్టంగా తయారయిన ఒక మనిషి పుర్రె! దాసరి నాలుక కొరుక్కున్నాడు. పుర్రెని దూరంగా విసిరేశాడు- తనలాంటి వాళ్ళకి మనిషి ఇలా కూడా అడ్డు తగలకూడదన్నట్టు! అప్పటికిగాని దాసరికి అర్థం కాలేదు-తాను శ్మశానమార్గం పట్టినట్టు. భయపడ్డాడు. ఐతే ఆ భయం తనని దొంగలు నిలువుదోపిడీ చేస్తారని కాదు. దెయ్యాలు ఎత్తుకుపోతాయనీ కాదు తను తప్పుదారి తొక్కినందువల్ల, సరైన దారి వెతుక్కోడంలో ఆలస్యమైపోతే ఇంటికి చేరుకోడం ఆలస్యమైపోతుంది. అపురావురుమని తనకోసం ఎదురుచూసే పిల్లలు నిరుత్సాహపడిపోతారు— ఎలాగా, అని ఆలోచిస్తూ నడుస్తున్న దాసరికి ఒక పెద్ద కేక వినిపించింది. అక్కడో మర్రిచెట్టుంది. ఆ చెట్టుమీద కృతయుగం నుంచీ ఒక బ్రహ్మరాక్షసి కాపురం వుంటోంది. ఆ రాక్షసి ఆ కేక పెట్టి చెట్టు మీంచి దూకి అతన్ని పట్టుకుంది.

"మనిషీ దొరికావు. చాలా రోజులైంది, మనిషిని భుజించి. నాకు పగటిపూట కళ్ళు మూసుకుపోతాయి. రాత్రిపూట ఈ పక్క ఎవరూ రారు నా అదృష్టవశాత్తూ ఈ రాత్రి నువ్వు నాకు లభించావు. రా. నిన్ను భక్షిస్తాను" అంది బ్రహ్మరాక్షసి. దాసరి ఏమాత్రం తొణకలేదు. దోపిడీ దొంగలకి పట్టుబడ్డ శ్రీమంతుడిలాగా బెదరలేదు ఇంకా ఇంకా అక్రమంగా సంపాయించేసి, మేడల మీద మేడలు కట్టేయాలన్న స్వార్థపరుడిలాగా, మాటరాక గిలగిలా కొట్టుకోలేదు. "అలాగే భక్షించు" అన్నాడు ప్రశాంతంగా.

"నువ్వు ఆకలితో వున్నావు. నీ ఆకలి తీరడానికి నేను ఉపయోగపడుతున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది. కాని, రాక్షసీ! ఒక మాట నాకు భార్యా పిల్లలున్నారు. కానీ సాయంకాలం ఇల్లు చేరకపోతే నేనేమైపోయానో తెలియక, వాళ్ళు అవస్థ పడిపోతారు. అందుచేత నువ్వు సెలవిస్తే నేను ఇంటికి వెళ్ళి, నువ్వు నన్ను భక్షించాలనుకుంటున్న విషయం చెప్పేసి ఈ వాద్యం, ఈ పాత్ర మా పెద్దవాడికి అప్పజెప్పేసి, మరుక్షణంలో తిరిగివస్తాను."

బ్రహ్మరాక్షసి పెట్టున నవ్వింది. పగలబడి నవ్వింది. ఇలా నవ్వుకుని ఎన్నాళ్ళయిందో నన్నంత స్వేచ్ఛగా నవ్వింది. ఆ నవ్వుకి మర్రిచెట్టు మీద నిద్రలో వున్న పక్షులు చటుక్కున లేచి కాని, గోలజేస్తూ పారిపోయాయి.

"మనిషీ! నువ్వు చమత్కారివి నీ ఎత్తులూ ఆలోచనలూ తెలియనిదాన్ని కాను నేను. నువ్వు ఇంటికి వెళ్ళి తిరిగివస్తానంటే నమ్మడానికి నేనేమైనా అమాయకురాలినా? ఈ కబుర్లు నా దగ్గర చెప్పకు. నిన్ను చంపుతున్నాను." అని బ్రహ్మరాక్షసి చేతులు చాచింది. దాసరి ప్రాధేయపడ్డాడు తను అందరిలాంటి మనిషిని కాదన్నాడు. నీతి, న్యాయం, సత్యం ఎదటివాడి ఆకలీ తెలిసిన వాడినన్నాడు. తిరిగి రాకపోవడం అంటూ వుండదన్నాడు. ఎన్ని విధాలుగానో బ్రతిమాలి చెప్పి చూసిన తర్వాత, బ్రహ్మరాక్షసి నమ్మింది. అవును, ఒక మనిషిని నమ్మింది! తొందరగా రమ్మని పంపింది. పరుగు పరుగున దాసరి ఇంటికి వెళ్ళి, విషయం అంతా చెప్పి తిరిగి వచ్చాడు సూర్యకాంతికి వెలవెలా బోతున్న కళ్ళతో చెట్టుకిందనే నించున్న బ్రహ్మరాక్షసి దగ్గరకెళ్ళాడు.

"రాక్షసీ! వచ్చాను. ఇక నన్ను భక్షించు" అన్నాడు.

రాక్షసి ఆశ్చర్యపోయింది. అమితాశ్చర్యపోయింది! సత్యసంధుడు! మాట నిలబెట్టుకున్నాడు! ఇలాంటి వాడు మనుషుల్లో కోటికొక్కడు కూడా వుండడు. "ఆహా" అనుకుంది.

"మనిషీ! నిజంగా నువ్వు గొప్పవాడివి మాట నిలబెట్టుకున్న మహామనిషివి. పైగా ప్రాణత్యాగివి. నీ సత్య సంధతకి మెచ్చి న్యాయంగా నిన్ను నేను విడిచి పెట్టేయాలి కాని....ఇది కలియుగం. ఒక మనిషిని మరో మనిషి ఉత్తపుణ్యానికే కబళించి జీర్ణం చేసేసుకుంటున్న యుగం. న్యాయధర్మాలకి ఇప్పుడు ఎక్కడా చోటు లేదు మాట నిలబెట్టుకునే నీలాంటి మనిషిని నీ సంఘం బతకనివ్వదు. నీఅంతటి మంచివాడిని నీ సమాజం అసలు భరించలేదు. మంచితనానికి ఏ మాత్రం స్థానం లేని సమాజంలో నిన్నొక క్షణం కూడా బతకనివ్వడు నీ మనిషి! ఎలాగూ చంపేస్తాడు. ఆ దుర్మార్గుడి చేతిలో చచ్చేకంటే, నా లాంటి రాక్షసి చేతిలో చావడం మేలు! వాళ్ళ స్వార్థానికి అడ్డొస్తావని నిన్ను పొట్టన పెట్టుకునేకి రాతకులకంటె, ఆకలితో వున్న నేను మేలు! నువ్విలా రాక్షసి బారినుంచి తిరిగొచ్చావన్న విషయం విన్న వెంటనే నీ మనిషి ఎలాగూ నిన్ను చంపేస్తాడు గనక, నేనే ఇప్పుడు నిన్ను చంపేస్తున్నాను" అని, బ్రహ్మరాక్షసి అతన్ని భక్షించింది! ●

READ OUR CONSTITUTION AND BY-LAWS IN OUR JANUARY ISSUE. PASSAGE ON APRIL 7TH SEND YOUR COMMENTS.

## జోకాభిరామాయణం

భర్త : "నువ్వు మన కుక్కకి క్రమశిక్షణ నేర్పుతున్నావంటే నమ్మలేకపోతున్నాను సుమా!"

భార్య : అదేమిటండీ అలా మాట్లాడుతారు? మొదట్లో మీరు మాత్రం ఎంత మొండికేసేవారనీ....!

—తురాయి మురళీధర్, వరంగల్

"అబ్బ! ఎన్నాళ్ళకు మీ చేతుల్తో కొత్త చీర కొనిపెట్టారండీ! అయినా యిదేదో మొన్నటి పండగకే కొనిస్తే బాగుండేది కదా?" అంది తాయారు భర్త సుబ్బారావుతో.

"అవుననుకో! అప్పటికి నీ పెట్టె అడుగునున్న డబ్బు యింకా కూడా లేదు మరి...." చెప్పాడు సుబ్బారావు.

—కొమ్మినేని ప్రసాద్, గుంటూరు

తండ్రి : "రామూ! నువ్వు చేస్తున్న చెడ్డ పనులకు నీమీద బెంగపెట్టుకొని ఆలోచించి ఆలోచించి.... నా తలమీద వెంట్రుకలు తెల్లబడిపోతున్నాయిరా!"

రాము : "అందుకనే కాబోలు-తాతగారి తలమీద వెంట్రుకలు ముగ్గు బుట్టలా పండిపోయాయి."

—యమ్. ఎల్. ఎన్. బిలాస్‌పూర్


• 3 LOCATIONS • CALL FOR HOURS

AMERICA INDIA TRADERS INC.

INDIAN GROCERIES

ISELIN HOURS

MON.-FRI. . 3:30-8
SATURDAY . . 11-5
SUNDAY . . . . 11-5

WE CARRY SHAMIANA SWEETS FOR PARTIES!

Sign Of AIT Quality Products

NEWARK
799 SANFORD AVE.
NEWARK, N.J. 07106
(201) 374-7878

NEW YORK
139 DIVISION ST.
OFF CANAL STREET
NEW YORK, N.Y. 10002
(212) 349-6378

ISELIN
1355 OKATREE RD.
ISELIN, N.J. 08830
(201) 283-2142

038450285

## ఇదొక అందము!

సిగ్గు బిళ్ళను తెచ్చినారము
సిగ్గు ఎవరికా తెలుపుదీ!
కట్టి పోదము పదుగురెదుటను
మొలకు సరిపడునట్టుగా!

అతి తెలివిని ప్రదర్శించే
తెలుగువాళ్ళను చూసినప్పుడు!
మఘను పుట్టిన కొత్త పార్టీ
పుట్ట లోపున మాడినప్పుడు!

రక రకమ్ముల రంగులేనే
రాజకీయం ప్రబలినప్పుడు!
పిచ్చివాళ్ళకు: చచ్చినోళ్ళకు
ఓట్లు పడి పదవొచ్చినప్పుడు!

ఇట్టి బిళ్ళలు కట్టవలెనని
చేసితిమి తీర్మానము!
ఇంత వరకును ఎవ్వరెవరికి
కట్టలేదీ బిళ్ళలు!

దేశమంతయు వెదకుచుంటిమి
సిగ్గు గలిగిన వారికై
ఒక్కడయినను దొరకడాయెను
అక్కటా యిది ఏమిటో?

ఇవిగో! వున్నవి సిగ్గు బిళ్ళలు!
కట్టవలయును! కట్టవలయును!
సిగ్గు ఎగ్గులు వున్నవాడా
ఎక్కడా? ఏ మూలరా?

(త్రిపురనేని రామస్వామిగారి
'వీరగంథము' గేయానికి పారడీ)

—జొన్నవిత్తుల
రామలింగేశ్వరరావు

Ans :
1. 360 hours later
2. V + IV = IX.
3. 3 cuts like this :



4. a. W.Germany, b.China, c.France
d. Japan e.Denmark, f: Italy.
g Greece. h.Peru, i.Thailand.
j Mexico k.Russia, l: England
m W,Netherlands n.Spain
o. Saudi Arabia. p. Iraq q.Brazil
r. USA s.Israel,t.Poland,u. India
v. Portugal; w. Venezuela; x.Sweden
y. Austria. z. El Salvador.
5. 19 countries use "dollar". Names in next issue.

## గృహిణికి (గృహస్థుకు!) చిట్కాలు

1. Blender వాడినాక అన్ని భాగాలు విడి విడిగా తీసి శుభ్రం చేయుటం కన్నా, అందులో 2,3 చుక్కలు Dish washing Soap వేసి మూడు వంతులు నీళ్ళతో నింపి కొన్ని సెకండ్లు నడిపితే, Blades తో సహా అన్నీ శుభ్రమవుతాయి.

2. S.O.S లేక Brillo Pads వాడిన తరువాత బయట వదిలేస్తే, 2,3 సార్లకంటే పనికిరాదు. తుప్పుపట్టి పారవేయవలసి వస్తుంది. అలా కాకుండా వాడిన వెంటనే ఒక Plastic డబ్బాలో వేసి మూతపెట్టి Freezer లో వుంచి, కావలసినప్పుడు వాడుతూ వుంటే చాలా సార్లు ఉపయోగించుకోవచ్చును. Freezer లో నుండి తీయగానే కొన్ని సెకండ్లు వేడి నీళ్ళలో వుంచుతే మెత్తగా అయి వాడడానికి సులువుగా వుంటుంది.

3. చలి కాలంలో ఇక్కడ పెరుగు చేయాలంటే సమస్యగా వుంటుంది. పాలు కాచాక అవి మరీ చల్లగా కాకముందే తోడుపెట్టి ఆగిన్నె చుట్టూ ఒక టవలు చుట్టి, ఇంకొక టవలు మీద పెట్టి, గాలి పోకకుండా చూసుకుంటే 4,5 గంటలలో చక్కగా తోడుకుంటుంది.

—. వచ్చేనెల మరికొన్ని: [illegible]
పిస్కాటవే, న్యూజెర్సీ.


(212) 565-6516

OPEN 7 DAYS

ALI APPLIANCES,INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

01845 1284


## INTERESTING INFORMATIONS.

Do you know what year this is for other major communities of the world ?

| ERA. | Year | begins |
|---|---|---|
| Indian (Saka) | 1906 | Mar 21 |
| Chinese | Rat | Feb 3 |
| Islamic | 1403 | Sep 27 |
| Japanese | 2644 | Jan 1 |
| Jewish | 5745 | Sep 27 |
| Roman | 2737 | Jan 14 |


*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**
ATTORNEY AT LAW

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Laws, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY.

**(914) 634-3696 — (914) 634-4004 (evenings)**

01845 1284

THE TELUGU FINE ARTS SOCIETY

# తెలుగు కళాసమితి

వినూత్నంగా సమర్పించు

# రక్తాక్షి ఉగాది ఉత్సవము

ON APRIL 7, 1984, Saturday, at 3.00 p.m. at SAMPSON G. SMITH INTERMEDIATE SCHOOL, FRANKLIN TOWNSHIP, SOMERSET, NEW JERSEY. LOBBY PHONE: (201) 873-9890

PROGRAM: I. Business Session (15 Minutes)

1. Passage of the Constitution & By-laws.
2. Election of Officers ( Nominations are invited for the positions of nine trustees duly proposed and seconded by members.)
3. Installation of Officers.

II. Variety Entertainment ( 2 hours) సాంస్కృతిక కార్యక్రమము

"అతిథి దేవుళ్ళు వస్తున్నారు" — ఆదివిష్ణు నాటిక.
నటవర్గం:
శ్రీమతి గౌరి మానికొండ, శ్రీయుతులు రామ్మోహన్ వేమ్మనమంచి, ఆదినారాయణ మూర్తి కొలా, రామకృష్ణ చలికొండ, శంకర్రావు పోతేపల్లి, బాబు ఆర్. బంగారు, మురళి మానికొండ, ప్రసాద్ వున్నవ.
దర్శకత్వం, పర్యవేక్షణ: శ్రీ లక్ష్మీనారాయణ తంగిరాల

భరతనాట్యం: కుమారీలు పెర్త కొల్లి, వెమ్మ రామకృష్ణన్
నృత్యం: కుమారి సునీత పోతేపల్లి.
జానపద నృత్యం: కుమారీలు సప్నశ్రీ నగవరపు, సుమని కొట్ల
"నల్లవాడే కిల్లరి పిల్లవాడే" కుమారీలు మధురమణి, నీత వంగీపురం, కృష్ణ మానికొండ

పియానో వాద్యం
కుమారీలు రజిత భావేరాజు, లతా రావు, చి॥ మోహన్ రావు
భజన: చిన్నారులచే
పర్యవేక్షణ, నిర్వహణ: శ్రీమతి కుసుమ్ మోహన్
హాస్య నృత్యం
కుమారి ఉష రఘునాథ్
కుమారి లక్ష్మి రావు
పాట
డా. మల్లాది విశాలాక్షి

గానం - వీణ
కుమారీలు ఉష రఘునాథ్ లక్ష్మి రావు
మయసభ - ఏకపాత్రాభినయం. శ్రీ హరినాథ్ పోలిచెర్ల
ఈగ - సాలీడు - నృత్యం (?)
GLIMPSES OF INDIA
భారతంలో వేషధారణ
నిర్వహణ: శ్రీమతి విజయ చలికొండ; చిన్నారులచే ప్రదర్శన

ఇంకా....
విందు భోజనము కూడా.
అందరూ రండి

DONATION: $5.00 per Adult. Children (12-18 yrs.) $2.00
Under 11 free. Students:

DIRECTIONS: New Jersey Turnpike exit 10 for 287 North, Route 440 South in staten island to 287 after outerbridge crossing.
On 287 North & South - Exit for 527 (Easton Avenue) - 527 South towards New Brunswick - Second light right turn onto Cedar Lane - After 2 miles at next light make left on to Amwell Road (514 East) - After 1½ miles past Colonial Farms Restaurant and look for the school on the left.
On Route 1 North after J&J on right and On Route 1 south after Route 130 Exit for Livingston Avenue (Route 26 North) - First light make a left on to How Lane - After 2nd Light at Stop Sign make a left into Hamilton Street- Pass the next light (JFK Blvd.) and look for school on right after about ½ mile.

**PLEASE COME ON TIME.**

# సంగీత మూర్తిత్రయ దినోత్సవము, MARCH 17, 1984.

as a tribute to SAINT THYAGARAJA, SRI SYAMA SASTRY & SRI MUTHUSWAMI DIKSHITAR

ON MARCH 17, 1984, SATURDAY, AT 10 AM

AT FOOD & SCIENCES AUDITORIUM,
COOK COLLEGE, RUTGERS UNIVERSITY,
NEW BRUNSWICK, NEW JERSEY.
Auditorium Phones:
(201) 246-9219, 9329, 9084.

Please call the following numbers for participation.

New Jersey Turnpike Exit 9 to 18 West to 1 South: Route 287 South, Route 440 South & 287 North and Garden State Parkway to ROUTE 1 SOUTH:

Route 1 South after Sears in New Brunswick take exit to College Farm Road. Bear Right and after approximately 2/10 a mile find the Building on your right.

Route 1 North after Route 130 intersection and Johnson & Johnson Personal products exit on right to College Farm Road and follow the above directions.

(201) 267-1764, (201) 463-0876, (201) 267-7424, (212) 463-5472, (212) 886-4647, (212) 776-6595.